
ముక్తఫల ప్రశ్నోత్తర ముక్తావళి

SL NO. 828

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.






# ముక్తపదగ్రస్తమురహార మా[illegible]

ఇయ్యది

శ్రీరాణిత్తూరు ఎలిమెంటరీ స్కూల్ మాష్టర్.

తుర్లపాటి. గురుస్వామయ్యగారిచే, రచింపఁబడి.

చిత్తూరు గవర్నమెంటు హైస్కూల్ తెలుగుఁపండితులగు,

జి. శ్రీరామశాస్త్రి గారిచేఁ బరిష్కరింపఁబడి.

పారిపాలదుర్వ్వాది. శ్రీరామస్వామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి గార్ల

ద్రవ్యసహాయమువలన.

చిత్తూరు శ్రీశారదా ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది.

రూ. 0—0—9

[illegible] వెల 1920

శ్రీరస్తు.

## పాఠకమహాశయుల కొకవిజ్ఞప్తి.

అయ్యా!

శ్రీమద్ఘటికాచలక్షేత్ర నికటస్థంబై శ్రీవేణుగోపా దేవపాలితంబై వీరాణాత్పురియను పేరంబరగు నగరంబు వంగ్గల శ్రీసరస్వతీనిలయ పాఠశాలోపాధ్యాయుండ నగు నేను శ్రీరామచంద్ర సాంద్రదయాపీయూషాతిశయ శక్తిచే, భక్తిరసప్రపూరితంబును, భుక్తిముక్తి ప్రదాయ కంబును నగు నిముక్తపదగ్రస్తమురహార ముక్తావళియను పొత్తంబునువిరచించి, ధనికుండఁగామినియ్యది ముద్రిం పంబడుటెట్లోకోయనిసాధ్వసావేశస్వాంతుండనై తద్యత్న విరతుండనై యుండ నేతన్నగరనాస్తవ్యులును, సజ్జన స్తవ్యులునుభగవద్భక్తియుక్తులును దేహాశూరవంశోద్భ తులునుపోలిపాలదువ్వూరి నామకగోత్ర సంజాతులును, వెంకటరెడ్డివర్యతనయులునువీరాసామిరెడ్డి, వెంకటసుబ్బా రెడ్డినామధేయాంకితులునగు నీసోదరులు నాగ్రంథము నామూలాగ్రంబుగ నాలించి, యియ్యదిలోకోపకారార్థ మనియూహించి, ముద్రణామూల్యద్రవ్యంబునిచ్చి, నన్ను ఫలీకృతోద్యమునింగావించిన వీరియెడల. సర్వదాకృత

[illegible]ండనై వీరిని సాకేతపురి సార్వభౌముండగు రాముండెల్ల [illegible]ప్పుడు సమగ్రానుగ్రహంబున దీర్ఘాయురారోగ్య భోగ భాగ్యాదులందయ చేసి రక్షించుఁగాతమని ప్రార్థించు చున్నాఁడను.

సీ॥ శ్రీ వేణుగోపాలు ♦ నావాసమైయొప్పు
వీరణత్పురియందుఁ ♦ వెలయు దేహ।
శూరాన్వయంబందుఁ ♦ బేరొందు పోలిపాల్
దువ్వూరిగోత్రమం ♦ దునజనించె।
గాణేయగుణుఁడు వెం ♦ క్రెడ్డినాముఁడా
తండు సంజీవాంబఁ బెండిలియయి।
కనెను వీరాసామి ♦ యనుసుతు వెంకట।
సుబ్బాఖ్య సూనుల ♦ సుగుణమణుల।
ఆ॥ వె॥ వీరి కఖిలశుభము ♦ లా రమాధిపుఁడిచ్చి।
మనుప సతులు సుతులు ♦ మనుమలధిక।
భాగ్యభోగములును ♦ బాడియుఁ బంటలుఁ।
గలిగి విశదయశము ♦ గాంత్రుగాక॥

శ్రీరామజయం.



# ముక్తపదగ్రస్త మురహర ముక్తావళి.

శ్రీమద్భానుకులంబునందుదయమై • శ్రీరామనామంబుతో
క్షేమోత్కర్ష తనీశువిల్దునిమిసా • ధ్వీరత్నమౌ జానకీ [ల
రామన్ బెండిలియై యయోధ్యను మహా • రాజ్యాదిభోగంబు
ల్యామోదంబునఁ గాంచినట్టి రఘురా • మానన్నుఁ బాలింపు [మా॥

తోడిరాగము, అటతాళము.

1. శ్రీమనోహర రామసోదర • శ్రీకరాకరుణాకరా।
వామలూరుజమౌనివందిత • వర మొసంగర మురహరా॥

2. వర మొసంగెడు వేల్పవీవని • శరణుఁ జొచ్చితిఁ బ్రోవరా।
తరుణమిదె ననుమఱువఁ బోకుము • దనుజమర్దన మురహరా॥
3. దనుజనాయకుఁడైన రావణుఁ • దలలఁ ద్రుంచితి వాజిలోఁ।
మనుజరూపం బెత్తి రామా • ఖ్యను భువిన్ను మురహరా॥
4. మునుల మానస కమలములు నీ • కునికి పట్టులుగావె యో।
వనజభవనుత ఘనసనిభాంగా • కనకచేలా మురహరా॥
5. కనకకశిపుని మనుమ న్నృహరివై • కంబమున జన్మించియు।
తనినఖంబులఁ జీల్చి కృపతోఁ • దనయు మనిచితి మురహరా॥
6, తనయుఁ డెమ్మని గురుఁడు గోరఁగ। దత్క్షణము సంయమనికిఁ
జనికుమారునిఁ దెచ్చి సాందీ • పనికి నొసఁగవె మురహరా॥
7. పనికిమాలిన తనువు సతమని • భ్రమసి సంసారాంబుధిఁ।
మునిఁగి మూఢులు నిన్నుఁ గొలువక • మోసపోదురు
మురహరా॥
8. మోసమునఁ బాండవుల భాగ • మ్మును గ్రహించి
సుయోధనుం
డేసుఖంబును గనక తానే • నాశ మొందఁడె మురహరా॥
9. నాశరహితుఁడవయిన నీపద • నలినభక్తి నొసంగవే।
కేశవా సర్వేశ వామన • కృష్ణ శార్ఙ్గి మురహరా॥

10. కృష్ణకృష్ణాయేలుమనిసభఁ•గేలుమొగిచినుతింపఁగా।
కృష్ణపత్నికనేకపటముల•నిచ్చితివిగదమురహరా॥
11 ఇచ్చితివియొకపిడికెడటుకులఁ•దెచ్చియొసఁగినబాపనికిన్
మెచ్చియర్థులొనర్చిసంపద•లెచ్చుగానునుమురహరా॥
12. ఎచ్చులొచ్చులులేకజీవుల•నెల్లసమముగఁజూచుచున్।
దుచ్ఛగుణములఁబాయమోక్షము•దొరకునతనికి
మురహరా॥
13. వారలసేవలఁజేసికాలము•జరుపుటేలొకొపామరుల్।
వరదుఁడగునినుఁగొల్చిముక్తిని•బడయరాదేమురహరా॥
14. పడయరానిసుఖంబులున్నవె•భక్తకోటికినీయెడన్।
గడుపుకూటికినరులఁగొల్చుట•గాసియేగదమురహరా॥
15. గాసికోర్చితపంబుసేసిన•గానిముక్తిలభించునే।
వేదభాషలనేర్చినంతనె•యాసలుడుగునెమురహరా॥
16. ఆసనంబులవేసిముద్రల•నభ్యసించినమాత్రనే।
ఆశయంబునుగెలిచికైవ•ల్యంబునందునెమురహరా॥
17. అంబుజాస్యలఁగనినదేమద•నార్తిఁగుందెదుకుత్సితుల్
దంభయుతులైతత్త్వముపదే•శంబుఁజేతురుమురహరా॥
18. చేతులారఁగనీదుపూజలఁ•జేయఁజాలనివానికా।
చేతులేటికిఁగాల్రనేనర•సింహరూపామురహరా॥

19. సింహాదర్శనమైనయమపురిఁ • జేరుగజములపోలికన్ ।
సంహృతంబగుఁగలుషములునిను-సన్నుతించినమురహరా
20. సన్నుతించెదనిన్ను శ్రీధర • సర్వభూతమయేశ్వరా ।
నన్ను మన్ననఁ జేసిగావర • నందనందనమురహరా ॥
21. నందనందనగావుమనికరి • నక్రపీడసహింప కా ।
క్రందమొనరుపమకరిఁ జంపియుఁ • గరినిఁగాచితిమురహరా ॥
22. కాచితివిమునునందగోపుని • కనుపులనుబృందావనిన్ ।
దోఁచితివిహాల్వెన్నలనుగడుఁ • దుంటతనమునమురహరా ॥
23. తుంటవిల్తునిబారికోర్వక • గోయజాక్షులువలచినీ ।
జంటఁజేరఁగవారికినిరతి • సౌఖ్యమొసఁగితిమురహరా ॥
24. ఒసఁగితివిశిశుపాలునకుసా • యుజ్యపదవిసభాస్థలిన్ ।
గసరినిన్నుఁదిట్టియుతఁడెటు • గాంచెసద్గతిమురహరా ॥
25. సద్గతిందయసేయవేయని • స్వాదుఫలములొసంగినిన్
గద్గదోక్తిఁనుతించుశబరిని • గారవించితిమురహరా ॥
26. గారవించినరాజధర్మునిఁ • గాల్చిచంపఁడెగౌతముం ।
డారయఁగమేల్మఱచువాఁడపహారమొనరుచుమురహరా
27. హరకునిహృదయంబుసాంద్రద • యాయుతంబై
యుండునే ।
దారుణంబయియొప్పుఁగాకగ • దాగ్రజాహరిమురహరా ॥

28. అగ్రజాతినిఁబుట్టినంత నె♦ యాత్మతత్వము నెఱుఁగక౯।
అగ్రమగుబ్రహ్మంబు నెఱుఁగక♦ యధికుఁడౌనేమురహరా॥
29. అధికమగుసురతానుభవమున♦ నాయువ్రను
గోల్పోయెఁగా।
పృథివియందువిచిత్రవీర్యుఁడు♦పిన్ననాఁడేమురహరా।
30. పిన్ననాఁడలవడనిగుణమది♦ పెద్దపెరిఁగినఁగలుగునే।
చిన్నమొలకనువంపకున్నను♦ జెట్టువంగునెమురహరా॥
31. చెట్టుచుట్టునుదిరిగినంత నె♦ చెలులుగర్భిణులైభువి౯
చిట్టిపాపలఁగందురేసీ♦ సేవసేయకమురహరా॥
32. సేవకుండగుపవనజుండా♦సీతసంగతిఁదెలుపఁగా।
నీవెనాకనుజుండవంటివి♦ దేవదేవామురహరా॥
33. దేవదానవకోటియుదధిమ♦థింపఁగాఁదామేలవై।
గ్రావమబ్ధిమునుంగనీయక♦ లేవనెత్తితిమురహరా॥
34. లేవనెత్తితిధేనువర్ధన♦గ్రావమొక్కకరంబున౯।
గోవులనుగోపకులువానకు♦గోలసేయఁగమురహరా॥
35 గోలలౌగోపికలుయమునా♦కూలమందిడివలువల౯।
ఓలలాడెడువారివల్వల♦నోగిహరించితిమురహరా॥ [యూ
36. హరిణరూపముతోడరక్కసుఁ♦డరుగుదేరఁగఁగాంచి
ధరణిజాసతి వేఁడలేడిని♦దఱిమిజంపితిమురహరా॥

37. తలుముసుండెనుఁగాలయవనుని • మొఱఁగి బిలముసు దూఱియా
కలకరిన్ముచికుందుకసి చేఁ • గాలఁ జేసితిమురహారా॥
38. కాలకంసుని చేతివిల్లవ • లీలఁ ద్రుంచిపతివ్రతా।
శీలయాభూసుతను బెండిలిఁ • జేసికొంటివిమురహారా॥
39. చేసితివిగదరాయబారముఁ • జేసితివిసారథ్యముగ్।
జేసితివితత్త్వోపదేశముఁ • జెలఁగినరునకుమురహారా॥
40. నరునిదండకునరిగిభయమున • శరణుఁజొచ్చినగయునికై
కరుణలేకయొనరునితోడను • దురమొనర్చితిమురహారా॥
41. దురమునను గాంగేయుశరములు • దూఱినీమెయిఁజింపగా
సురనదీసుతుశిరమునఱుకఁగఁ • బరువువాఱితిమురహారా॥
42. వారిజాక్షముకుంద కైటభ • వైరిగోకులపాలకా।
నారదాదిమహర్షివందిత • మారజనకామురహారా॥
43. జనకునానతిసలుపనడవికి • జానకీసౌమిత్రితోఁ।
జనిచతుర్దశహాయనంబులు • శ్రమములొందితిమురహారా॥
44. శ్రమములుడుగుననిన్నుఁగొల్చిన • సాధుపుంగవకోటికి
యమభయంబువోలంగుసకలసు • ఖానుభవమగు మురహారా।

45. అనుభవింపక తీరఁజాలని, యఘసమూహము
లన్నియుఁగ।
మనసు నీపయినిలుపనరుగక, మరలనిలుచునె మురహరా॥
46. మరలజన్మము లేనిపదవిని, మాధవా దయసేయవే॥
గరుడగమనా సేవకుని నను, గష్టపెట్టక మురహరా॥
47. కష్టమని కృషిసలుపమానిన, గార్యసిద్ధిం గాంచునే॥
శిష్టరక్షణ దుష్టశిక్షణ, శేషశయనా మురహరా॥
48. శేషగిరి నివసించి భక్తుల, చేతముడుపులనంది సం!
తోషివై కామితములొసంగెదు, దొడ్డవేల్పవు మురహరా॥
49. దొడ్డవేలుపవైన నీవే, వడ్డికాసులవిభుడవవే।
చెడ్డగుణులగు నరులువిడుతురె, శ్రీనివాసా మురహరా॥
50. వాసవార్చిత వీరణత్పురి, వాసగోపకుమారకా।
దాశరథిగురుసామికవివర, పోషకా శ్రీ మురహరా॥ శ్రీ॥

ముక్తపదగ్రస్త మురహారముక్తావళి,

సంపూర్ణము.

-----

S. S. Press, Chittoor.